RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 30 గురువారం సంపుటి : 29 సంచిక : 27



## మౌని అమావాస్య సందర్భంగా చినమస్తాదేవి కి ప్రత్యేక పూజాలు

2లో

# ప్రజలను మరోసారి మోసం చేసిన చంద్రబాబు

- హామీలు అమలు చేయకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు
- మీరు అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక కాదా
- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు




అగ్ని న్యూస్,మార్కాపురం(జనవరి 29):
బూటకపు హామీలతో, మోసపు మాటలతో గద్దెనెక్కడం చంద్రబాబు నాయుడు కి అలవాటుగా మారిందని మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు విమర్శించారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియా కు ప్రకటన విడుదల చేశారు. ఈసారి కూడా మోసపు మాటలతో గద్దె నెక్కి 9 మాసాలైందని, ఈ తొమ్మిది నెలల్లో దాదాపుగా 1.19 లక్షల కోట్లు అప్పుతెచ్చారన్నారు. అయితే ఈ 9నెలల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. అప్పులతో ఎక్కడ సంపద సృష్టించారో చెప్పాలన్నారు. కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా వివిధ శాఖల్లో పనిచేస్తున్న లక్షల మంది ఉద్యోగులను తొలగిస్తున్నది నిజం కాదా  అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాంబాబు ప్రశ్నించారు.

ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పుగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను నిర్మించాలని భావించి వాటిల్లో కొన్ని పూర్తిచేసి మరికొన్ని నిర్మాణ దశల్లో ఉంటే వాటిని మీరు మీ అనుచరులకు కట్టబెట్టాలనే ఆలోచనతలో ఆయా నిర్మాణాలను ఆపే దుర్మార్గపు ఆలోచన చేసింది మీరు కాదా అన్నారు. మీ నాయకుల కోసం ఇసుక, మద్యం మట్టి ఇలా దేన్నీ వదలకుండా దోచుకునే ప్రణాళికలు చేశారని విమర్శించారు. 2022 ఎప్రిల్ 5 న అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న మీరు, రాష్ట్రం మరో శ్రీలంక అవు తుందని అన్నారని, దీనికి పవన్ కల్యాణ్, పురంధరేశ్వరి కూడా మీకు వంతపాడారని, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారన్నారు. గత ప్రభుత్వంలో అప్పులు చేస్తున్నారని గగ్గోలు పెట్టిన చంద్రబాబు, ఇప్పుడు ఆయన చేసేది అప్పులు కాదా అని రాంబాబు ప్రశ్నించారు. ప్రతి మంగళవారం ఆర్ బిఐ తలుపు కొడుతూనే ఉన్నారన్నారు.ఈ 9 నెలల కాలంలో 1.19 లక్షల కోట్లు అప్పు తెచ్చారని, మరి వేటికి ఖర్చు పెడుతున్నారో అర్థం కావడం లేదని రాంబాబు అన్నారు. ప్రజలను వంచించడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఎన్నికల సమయంలో కుప్పలు తెప్పలుగా హామీ ఇచ్చి, అధికారం లోనికి వచ్చాక ఏ ఒక్కటి నెరవేర్చక పొవడంతో ప్రజలు బాబు మాటలు నమ్మి మోసపోయామని అంటున్నారన్నారు. ఇకనైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి కూటమి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని అన్నారు. లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ప్రజల ఇబ్బందులు తీర్చడానికే
## మన ఊరు - మన ఎమ్మెల్యే కార్యక్రమం

- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



2లో

## రేషన్ దందా ఆగదు...! అధికారులకు పట్టదు...!!



అగ్ని న్యూస్,పెద్దారవీడు (జనవరి 29): మండలంలో పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వమిచ్చే ఉచిత బియ్యాన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టపగలే పని కానిస్తున్నా.., అధికారులు మాత్రం

2లో

## మౌని అమావాస్య సందర్భంగా చినమస్తాదేవి కి ప్రత్యేక పూజలు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,త్రిపురాంతకం (జనవరి 29) : ప్రసిద్ధి చెందిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి దేవస్థానం నందు మౌని అమావాస్య సందర్భంగా బుధవారం అమ్మవారి ఆదిదేవత శ్రీ చిన మస్తా దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈఓ రజనీ కార్యక్రమాలు పర్యవేక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన మస్తా దేవి కి కాయకర్పూరం సమర్పించారు.

## ప్రజల ఇబ్బందులు తీర్చడానికే మన ఊరు - మన ఎమ్మెల్యే కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి


అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 29): పట్టణం లోని 9 వ వార్డులో బుధవారం మన ఊరు -మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొని వార్డులో ప్రజల ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటిస్తున్నప్పుడు ప్రజలు వార్డ్ లో డ్రైనేజ్ సమస్య అధికంగా ఉందని, చెరువును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసి ఇల్లు నిర్మించారని, దానితో చెరువు కట్టపై నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ లోని మరుగుదొడ్ల వ్యర్థాలు రోడ్లపైకి వస్తున్నాయని, ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్లు ఒక రోడ్డుపై మళ్ళీ లేయర్ వేయడంతో సిమెంట్ రోడ్డు ఎత్తు పెరిగి మురుగు కాలువల్లో ప్రవహించకుండా ఆగిపోతుందని ఈ సమస్యను అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపుతానని అన్నారు. చెరువు కట్టను కొంతమంది కబ్జా చేసి ఇల్లు నిర్మించారని దానితో చెరువు కట్టపై నడవడానికి వీలు లేకుండా పోయిందని త్వరలోనే దీనిపై ఎంక్వయిరీ చేసి సమస్యకు పరిష్కారం చూపిస్తానని మాట ఇచ్చారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి మరుగుదొడ్ల నుంచి వ్యర్థాలు రోడ్లపైకి రాకుండా పటిష్టమైన సెప్టిక్ ట్యాంకులను ఏర్పాటు చేయిస్తానని అన్నారు. ప్రజలు ఏ సమస్య వచ్చినా తన దగ్గరకు ఎప్పుడైనా రావచ్చునని ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, టీడీపీ నాయకులు మౌలాలి, కొప్పుల శ్రీనివాస్, మొద్దు వెంకటరెడ్డి, తొమ్మిదవ వార్డు నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ దందా ఆగదు...! అధికారులకు పట్టదు...!!

మొదటి పేజీ తరువాయి

మాముళ్ళ మత్తులో పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలో చెలరేగిపోతున్న పీడీఎస్ దందాను నామమాత్రపు కేసులతో నిందితులను రెవెన్యూ అధికారులు వదిలేస్తున్నారు.ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా కొంతమంది వ్యక్తులను, కొంతమంది డీలర్లను ఏజెంట్లుగా నియమించుకుని పక్కదారి పట్టిస్తున్నారు. మండలంలోని ప్రతి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ రేషన్ బియ్యాన్ని, ప్రజల వద్ద నుండి కిలో పది నుంచి 12 రూపాయలకు కొని 16 నుంచి 18 రూపాయలు అమ్ముకుని డీలర్లు సొమ్ము చేసుకున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా సేకరించిన బియ్యాన్ని మండలంలో ఒక రహస్య ప్రాంతంలో నిల్వ చేసి అదను చూసుకొని భారీ ఎత్తున క్వింటాళ్లకు క్వింటాళ్లు రేషన్ బియ్యాన్ని జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. డీలర్లు, చిరు వ్యాపారులు గ్రామాల నుండి కొనుగోలు చేసిన రేషన్ బియ్యం వైపు తరలించి అక్కడ స్థానిక వ్యాపారులకు విక్రయిస్తున్నారు. అలాగే గ్రామాల నుండి సేకరించిన బియ్యం మిర్యాల గూడ వైపు తరలించి అక్కడ స్థానిక దళారులకు విక్రయిస్తున్నారు. చిరు వ్యాపారులు సేకరించిన బియ్యాన్ని చిన్నచిన్న ఆటోలలో తరలించి రెవెన్యూ మరియు పోలీస్ పర్యవేక్షణ తక్కువగా ఉన్న మారుమూల గ్రామాలలో నిల్వ ఉంచి రాత్రి పగలు అనే తేడా లేకుండా వాటిని పెద్ద వాహనాలలో రాష్ట్ర నలుమూలలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి మండలంలో ఇంత జరుగుతున్నా సివిల్ సప్లై అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ అక్రమ రేషన్ బియ్యం దందా ని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## రథసప్తమి ఉత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 29) : పట్టణ ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథసప్తమి వేడుకలు ఫిబ్రవరి 4వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథంతో కలిసి రథసప్తమి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ రథసప్తమి ఉత్సవం మార్కాపురంలో అత్యద్భుతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కాపురం ప్రాంత ప్రజానీకమే కాక సుదూర ప్రాంతాల నుంచి బంధువులు కూడా ఉత్సవాల్లో పాల్గొంటారని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు వక్కలగడ్డ మల్లికార్జున,ఆలంపల్లి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ, మొద్దు వెంకటరెడ్డి, మట్టం వెంకటేశ్వర్లు,బొంతల సుధీర్,ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి, ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

### - విజేతలకు బహుమతులు ప్రధానం



అగ్ని న్యూస్,మార్కాపురం(జనవరి 29): పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం నెహ్రూ యువకేంద్ర,దీక్షా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి, నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి కమల్ షా, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కాళంరాజు రామకృష్ణ లు ప్రారంభించారు. వాలీ బాల్, కబడ్డీ , స్లో సైక్లింగ్ తదితర విభాగాల్లో క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బ్లాక్ లెవల్లో నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్ లను నెహ్రూ యువకేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ కమల్ షా అందచేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గృహ నిర్మాణ శాఖ మంత్రి తో ఎమ్మెల్యే కందుల భేటీ



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 29) : మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, బుధవారం అమరావతి లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్ధసారధి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్న గృహాలపై చర్చించారు. మార్కాపురం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో పెండింగ్ లో ఉన్న గృహాల గురించి చర్చించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు.

## అవార్డు అందుకున్న అధికారులకు సత్కారం



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 29) : గిద్దలూరు తహసిల్దార్ ఆంజనేయరెడ్డి, ఆర్ ఐ జి.భాస్కర్ రావు లను మండల విఆర్ఓ లు, కార్యాలయం సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించారు. వీరిరువురిని ఇఃణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రశంశా పత్రం అందచేసి అభినందించారు. ఉత్తమ అధికారులు గా ప్రశంశా పత్రం స్వీకరించిన అధికారులను, జిల్లా వి ఆర్ ఓ సంఘం అధ్యక్షులు వైపి రంఇఃయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాయబ్ ఖాజా హుస్సేన్,వెంకట రామయ్య,రాజశేఖర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఎన్. నాగేంద్రుడు, స్వర్ణలత,సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## జల జీవన్ మిషన్ పనులు ప్రారంభం



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 29): మండలంలోని దరిమడుగు గ్రామంలో బుధవారం జల జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. మండల టీడీపీ అధ్యక్షులు జవ్వాజి రామాంజుల రెడ్డి నేతృత్వంలో పనులకు సంబంధించి పైప్ లైన్లు ఏర్పాటు కు కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామీణ నీటి పారుదల శాఖ ఎఈ నాగరాజు మాట్లాడుతూ 19.89 లక్షల రూపాయల వ్యయం తో పైప్ లైన్లు ఏర్పాటు చేసి, ఇంటింటికి నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముదిరెడ్డి అశోక్ రెడ్డి, జవ్వాజి మల్లికార్జున రెడ్డి,తురక వెంకటేశ్వర్లు, డీలర్ గుమ్మ గంగరాజు, బండారు ఆంజనేయులు, సింహాద్రి, కొండలు, సుబ్బారావు పాల్గొన్నారు.



## బలహీన వర్గాల పై దాడులు..!

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (జనవరి 29): పుల్లలచెరువు మండలం లోని చెన్నంపల్లె గ్రామంలో ఇటీవల చాకలి కులానికి చెందిన మతిస్థిమితం లేని మహిళ పై అదే గ్రామానికి చెందిన అగ్ర కులస్తులు దాడి చేసిన విషయం మరువకముందే మరో సంఘటన జరిగింది. తాజాగా మండలంలోని మానే పల్లి గ్రామంలో ఎస్సి కులానికి చెందిన కొండ అశోక్ మీద, మంగళవారం రాత్రి అదే గ్రామంలోని అగ్ర కులస్తులు విచక్షణ మరిచి దాడి చేసిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. దాదాపు 15 మంది కలిసి ఆ వ్యక్తిపై దాడి చేసి గాయాలు చేశారని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ దాడి తో అశోక్ ముక్కు మీద నాలుగు కుట్లు, తల వెనుక భాగంలో ఆరు కుట్లు పడ్డాయి.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎడ్లపందాలను ప్రారంభించిన చాపలమడుగు సర్పంచ్




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి29):పల్నాడు జిల్లా రెంటచింతలలో తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఎడ్లపందాలను చాపలమడుగు సర్పంచ్ ఎస్ యం ఆర్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యం డి తమ్మినేని సత్యనారాయణరెడ్డి (సత్తిరెడ్డి)టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎడ్లపందాలలో గెలుపొందిన విజేతలకు 5000 రూపాయలు బహుమానం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపాలెం వైసీపీ నాయకులు భూమిరెడ్డి సుబ్బారెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ ఆవుల కోటివీరారెడ్డి, మురారిపల్లి సర్పంచ్ ఏకులా ముసలారెడ్డి, రెంటచింతల గ్రామ వైసీపీ నాయకులు ఎడ్ల పందెల నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అల్లూరి పోలేరమ్మ అమ్మవారికి విశేష పూజలు



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి29):మార్కాపురం గ్రామదేవత శ్రీ మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి త్రిమూర్తి స్వరూపిణి గ్రామరక్షకి అల్లూరి పోలేరమ్మ అమ్మవారికి ప్రాతఃకాల సమయంలో షోడషోపచార సహిత పంచామృత విశేష ద్రవ్య అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అలంకరణ, అష్టోత్తర నామార్చన నిర్వహించడం జరిగినది.

## చిలకచర్ల, వైచోర్లోపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




అగ్నిన్యూస్,పెద్ద దోర్నాల(జనవరి 29): దోర్నాల మండలంలోని ఎగువ చెర్లోపల్లి,చిలకచర్లగూడెం (బంధంబావి ) లలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నాడు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన మొక్కజొన్న, మినుము, మిరప పంటలను సందర్శించడం జరిగింది.ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ను గుర్తించడం జరిగింది.ఈ పురుగు గొంగళి పురుగు ముఖం పై వి ఆకారం లో తెల్లని చార ను కలిగి ఉంటుందని, ఈ పురుగు ఆకుల పై పత్ర హరితాన్ని గోకి తింటూ ఆకుల పై రంధ్రాలను చేస్తుందనీ తెలిపారు. ఈ పురుగు నివారణకు వేప నూనె 10000 పి పి ఎం 2 ఎం ఎల్ లేదా 5% వేప గింజల కషాయం, క్లోరిఫైరిఫాస్ 2.5 ఎం ఎల్ లేదా ఏమమేక్టిన్ బెంజో ఎట్ 0.4గ్రాములు లేక స్పైనోసాడ్ 0.3 ఎం.ఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలనీ తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ లో అమలు అవుతున్న పథకలైన పీఎం కిసాన్, ఈ పంట నమోదు, రైతు గుర్తింపు కార్డులు, ఎన్ పి ఎస్ ఎస్ సి ఎస్ ఎల్ యాప్ ల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి చైతన్య కుమార్, షేడ్రాక్ బాబు, సిడబ్ల్యూఎస్ ఎన్జీవో ప్రతినిధి బాలరాజు రైతులు పాల్గొన్నారు.

## గంజివారిపల్లి,వెంకటాద్రిపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి29): మండలంలోని గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది,పొగాకు, ఉలవ పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కందిలో మరుకా మచ్చలపురుగు ,గూడు పురుగు ఎక్కువగా ఆశించినందున వాటి నివారణకు నోవల్యురాన్ 2 మీ.లి.లీటరు నీటితో పాటు లమ్డాసైపరమేత్రిన్ 1.5 మీ.లి ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకొని పురుగు ఉధృతి ని తగ్గించుకోవచ్చని తెలిపారు.అదే విదంగా రబీ లో సాగు చేస్తున వివిధ పంటలను రైతులు ఈ పంట నందు నమోదు చేసుకున్న ఎడల ,ప్రకృతి విపత్తులు ద్వారా నష్టపోతే భీమ పొందే అవకాశం ఉందని తెలియజేసారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి కె.వి శేష రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి యాల్. మాల్యాద్రి రెడ్డి, ఆయా గ్రామ సిబ్బంది మీరావలి, శ్రీలక్ష్మి, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కిడ్నీ ఇన్ఫెక్షన్ బాధితునికి మానవతా సంస్థ ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్,మార్కాపురం(జనవరి 29): పట్టణంలోని వడ్డే బజార్లో నివసిస్తూ ఆటో డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్న లింగాల నాగరాజు అనే వ్యక్తి కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ గుంటూరు వైద్యశాల లో చికిత్స పొందుతున్నాడు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం మానవతా ఫౌండర్ ఎన్. రామచంద్రారెడ్డి, జిల్లా మానవతా శాఖ, కనిగిరి మానవతా శాఖ మార్కాపురం మానవతా సహకారంతో 46,500 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా చొరవ చూపిన మానవతా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసరావుకు మానవతా మార్కాపురం శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి, అధ్యక్షులు ఎలిసెట్టి చలమయ్య, సెక్రటరీ గుంటక చెన్నా రెడ్డి,డైరెక్టర్ బోర్డ్ మెంబెర్స్ పి.వి కృష్ణా రావు, ఆర్ కే జే నరసింహం, కె.చెన్న కృష్ణ, పి.శైలజ లు అతనికి డబ్బులు అందజేసి మానవత తో పరామర్శించి అతనికి సహాయం అందజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కొండేపల్లి, భూపతిపల్లిలో పొలంపిలుస్తుంది కార్యక్రమం



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి29):

బుధవారం కొండేపల్లి, భూపతిపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వరిగ, మిరప పంటల్లో రైతులు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు. తదుపరి కొండేపల్లి, భూపతిపల్లి గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించి, రాబోయే తొలకరి తరువాత పచ్చిరొట్ట పైర్లు అయిన జీలుగ, జనుము, పిల్లిపేసర వంటి పైర్లు వేసుకోవడం ద్వారా భూమిలో పోషకాల విలువలు పెరుగుతాయని తెలిపారు.అలానే ప్రస్తుతం చిరుధాన్యాల వలన మంచి ఆరోగ్యంతో పాటు, వాటికి మద్దతు ధర కూడా పెరుగుతుందని, దీని వలన రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం లభిస్తున్నదని తెలిపారు. కావున రైతులు చిరుధాన్యాలు అయిన సజ్జలు, కొర్రలు, రాగులు, వరిగలు వంటి పంటలను సాగుచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండేపల్లి, భూపతిపల్లి గ్రామాల రైతుసేవాకేంద్రాల సిబ్బంది హైమావతి, రమణి, ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సబ్ జైల్ ను తనిఖీ చేసిన న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ



అగ్నిన్యూస్,గిద్దలూరు(జనవరి29): సబ్ జైల్ ను జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ, కె. శ్యాంబాబు బుధవారం తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలను ఉంచే రూములను, అందులోని సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .సదుపాయాలు బాగున్నాయా అని విచారణ ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వారిపై ఉన్న కేసుల వివరములను అడిగి తెలుసుకున్నారు. కేసుల నుండి బయటకు వచ్చిన వారు క్రమశిక్షణతో మెలగాలన్నారు. న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవచ్చని, సంబంధిత మండల న్యాయసేవాధికార సంస్థకు అర్జీ పెట్టుకోవచ్చునీ అన్నారు.అరెస్టు, బెయిల్, ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు .విచారణలో ఉన్న ఖైదీలు బెయిల్ కోసం అప్లికేషన్ పెట్టుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ ఇన్చార్జి సూపర్డెంట్ పి. రవీంద్రనాథ్ ,లీగల్ ఎయిడ్ న్యాయవాది చల్లగాలి. పోలయ్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి.మధుసూధనరావు, సబ్ జైల్ సిబ్బంది, విచారణలో ఉన్న ఖైదీలు పాల్గొన్నారు.



# సూరవారిపల్లి సచివాలయాన్ని సందర్శించిన ఎంపిడిఓ



అగ్నిన్యూస్,కొమరోలు(జనవరి29):మండలంలోని సూరవారిపల్లి సచివాలయాన్ని మండల అభివృద్ధి అధికారి మస్తాన్ వలి సందర్శన చేశారు.ఈసందర్శన లో భాగంగాసిబ్బంది పనితీరు, బయోమెట్రిక్ పరిశీలించడం, పెన్షన్ పంపిణి, శానిటేషన్ పై పలు రకాల సూచనలు చేయడం జరిగింది.




# కాశినాయన అన్నదానానికి 1,01,116 రూపాయలు విరాళం



అగ్నిన్యూస్,గిద్దలూరు(జనవరి29):

పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ప్రతి బుధవారం ఏర్పాటు చేస్తున్న భోజన సౌకర్యంకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి 1,01,116 రూపాయలు విరాళంగా అందించారు.మౌని అమావాస్య సందర్భంగా గాయత్రి మాత యజ్ఞం నిర్వహించారు. గాయత్రి మాత భక్తులు, గిద్దలూరు లోని శ్రీ శ్రీ భగవాన్కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో కూడా వారానికి బుధవారము రోజు దాతల సహకారంతో అన్న దాన కార్యక్రమం చేస్తున్నామన్నారు. దాతలు సహకరించాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు,వేమారెడ్డి తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి, విశ్రాంత జిల్లా సర్వేయర్ రెడ్డి మల్లారెడ్డి,వంగల ప్రసూనమ్మయ కోరారు. దాతల సహకారంతో ఆకలి అనేవారు ఉండకూడదనే సంకల్పం శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన బతికున్నప్పుడు చేసేవారు అన్నారు. అదేవిధంగా ఆయన అడుగుజాడల్లో మన గిద్దలూరు లో కూడా కాశినాయన ఆశ్రమంలో సాదు సన్యాసులు సామాన్య ప్రజలు అందరూ వచ్చి భోజనం చేసి ఆశీర్వదించాలని కోరారు.పెద్దమొత్తంలో ఆర్థిక సాయం అందించిన రామాంజనేయరెడ్డికి కాశి నాయన అన్నదాన కమిటీ తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు టోపీ రమణ భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రతి బుధవారం భోజనం ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకురావాలని బి యస్ నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత లెక్చరర్ వీరారెడ్డి, ఆదినారాయణరెడ్డి, బచ్చు వెంకటేశ్వర్లు, నికిత, మౌనిక , మాజీ సర్పంచ్ రమణమ్మ, నారాయణమ్మ వందల సంఖ్యలో గాయత్రి మాత భక్తులు పాల్గొన్నారు.



# దద్దవాడ,తాటిచర్ల లో పొలం పిలుస్తుంది



అగ్నిన్యూస్,కొమరోలు(జనవరి29):

మండలంలోనీ దద్దవాడ, తాటిచెర్ల గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె .రాజశ్రీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి, దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్ ) కేటాయించటం జరుగుతుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారు. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారనీ తెలిపారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలుబాటు ను కల్పించనున్నట్లు తెలిపారు ఈ భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు దీనికి అర్హులని, నమోదు చేసేందుకు రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్, మొబైల్ నంబర్ అవసరం అవుతాయని తెలిపారు. అర్హులైన రైతులను గుర్తించటం, ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల రాయితీలు, భూఆధారిత చెల్లింపులు అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ,పంటల బీమా,పంట నష్టపరిహారం, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీ ద్వారా వ్యవసాయ పనిముట్లు అందించుట మొదలైనవి ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్నవారికి అందించడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు గ్రామ స్థాయి లో రైతు సేవా కేంద్ర సిబ్బందినికలిసి నమోదు చేసుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖాధికారి విష్ణుప్రియ మిరప పంటలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు. రసం పీల్చుపురుగుల నివారణకు పసుపు నీలం జిగురు ఆటలు పొలంలో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. రాయితీపై మినీ ట్రాక్టర్లు, తైవాన్స్ స్ప్రేయర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా 90% రాయితీపై బిందు సేద్యం పరికరాలు ఇస్తున్నామని, రైతు సేవ కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించు కోవలసినదిగా తెలిపారు. గ్రామ సభ అనంతరం కంది శనగ మొదలైన పంటలు పరిశీలించి, చీడ పీడలు నివారణ చర్యలు, సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు తెలిపారు. ఆలస్యంగా వేసిన శనగపంటలో తుప్పు తెగులు లేదా కుంకుమ తెగులు వచ్చే అవకాశం ఉందని, దీని నివారణకు ప్రోఫీకోనజోల్ లేదా హెక్సాకొనజోల్ లీటర్ నీటికి 2 మిలీ చొప్పున 15 రోజులవ్యవధి లో రెండుసార్లు పిచికారి చేయాలని తెలియజేశారు. మినుము, నువ్వులు పంటలో వచ్చు బూడిద తెగులు నివారణకు నీళ్లలో కరిగే గంధకాన్ని పిచికారి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం.పి.ఈ ఒ. మల్లీశ్వరి, గ్రామ పట్టు పరిశ్రమ సహాయకులు షేక్ నాగూరు బీ, రైతులు పాల్గొన్నారు.



# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



అగ్ని న్యూస్, కంభం (జనవరి 29):

బేస్తవారిపేట మండలం లోని పూసలపాడు, పందిళ్ళపల్లి గ్రామాలలో డిసెంబర్ లో కురిసిన వర్షాలకు జరిగిన నష్టాన్ని, మరియు కంది పంట దిగుబడి అంచనా వేయుటకు బుధవారం శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని జక్కం మెర్సి మాట్లాడుతూ 2227 మంది రైతులు3538 ఎకరాల్లో సాగు చేసినట్లు కంది పూత రాలిపోయింది అని రైతులు చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో లాం ఫామ్ మరియు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎం మోహన్ రెడ్డి ఎన్ సాంబశివరెడ్డి కేవీ శివారెడ్డి దర్శి నుండి సంధ్యారాణి జి రమేష్ గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్. గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్, సరస్వతి, రైతులు పాల్గొన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)